

## ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి సమపాలలో అందిస్తాం

### గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని తీసుకువస్తాం

### ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

అనంత పురం సెప్టెంబర్ 25 వాయిస్ టుడే : ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంతోపాటు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యమని సంక్షేమం , అభివృద్ధి సమపాల్ల లో అందిస్తామని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. శింగనమల నియోజకవర్గంలోని యల్లనూరు మండలం, నీరజంపల్లి గ్రామంలో "ఇది మంచి ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే శ్రావణి మాట్లాడుతూ 100 రోజుల పరిపాలనలో డ్వాక్రా సంఘాల కు 5 లక్షల నుండి ఉన్న రుణాన్ని 10 లక్షల వరకు పెంచడం జరిగిందన్నారు. గ్రామ అభివృద్ధి కొరకు 5 లక్షల రూపాయల సీసీ రోడ్లు మంజూరు చేశామని తెలిపారు. ఎన్నో ఏళ్ళు గా ఉన్న విద్యుత్ సరఫరా సమస్యలు పై అధికారులుతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి సమస్యను పరిష్కారం చేస్తామని తెలిపారు. ఆర్.టి.సి. బస్సు సౌకర్యం, సెల్ టవర్ ఏర్పాటు, రానున్న రోజుల్లో ఇంటి స్థలాలు ఇవ్వడంతోపాటు పక్క గృహాలు నిర్మిస్తామని స్పష్టం చేశారు.గత ఎమ్మెల్యే పద్మావతి దత్తత తీసుకున్న గ్రామాన్ని కూడా అభివృద్ధి చేయలేదన్నారు.అనర్హులను గుర్తించి హౌసింగ్ స్కీం నుండి తొలగించాలని అధికారుల కు సూచించారు. ఇది మంచి ప్రభుత్వ పరిపాలన ను 5 ఏళ్ళు కొనసాగిస్తామని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత అని గతంలో హైదరాబాద్ సిటీని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. అమరావతి రాజధానిని కూడా అభివృద్ధి చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొస్తారన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేయడంతో పాటు రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన సూపర్ సిక్స్ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 25 వాయిస్ టుడే: డ్రగ్స్.. సమాజానికి పట్టిన చీడ పురుగు వంటిదని,డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రభుత్వాలు, పోలీస్ శాఖ, యువత, స్వచ్ఛంద సంస్థలు, అన్ని వర్గాలు కృషి చేయాలని అడ్వకేట్, తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె అన్నారు. బుధవారం ' డ్రగ్స్ మీ భవిష్యత్తును చంపేస్తుంది' అని తెలిపే వాల్ స్టిక్కర్స్ ను రామకృష్ణాపూర్ పట్టణంలో ప్రధాన కూడలి లల్లో ఆయన అంటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సమాజానికి పట్టిన చీడ పురుగు వంటి మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు నడుం బిగించాలన్నారు. చదువుకునే వయసులో యువత చెడు వ్యసనాల బారిన పడి వారి జీవితాలను నాశనం చేసు కుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలు ఆరోగ్యాలను నిర్వీర్యం చేస్తూ.. ఎంతోమంది జీవితాలు మధ్యంతరంగా ఆగిపోతున్నాయన్నారు. ప్రభుత్వం నిషేధించిన కొన్ని రకాల మాదకద్రవ్యాలను నిర్మూలించడంలో యువత పాత్ర ముఖ్యభూమిక పోషించాలన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలనకు నిరంతరం ప్రచారం చేస్తామని ఆయన పేర్కొన్నారు.కార్యక్రమం లో అదనపు ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకట స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి


### రాజీ మార్గమే రాజమార్గం: పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్



రామకృష్ణాపూర్ సెప్టెంబర్ 25 (వాయిస్ టుడే) రాజీమార్గం రాజ మార్గం కక్షకారుణ్యాలతో ఏమి సాధించలేమని రాజీ పడితే ఇద్దరు గెలిచినట్టేనని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాసులు అన్నారు. ఈ మేరకు బుధవారం పత్రిక ప్రకటనను విడుదల చేశారు.ఈనెల 28వ తేదీన జరగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్ష దారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీ పడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండబుల్, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబ పరమైన నిర్వహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంక్ రికవరీ, విద్యుత్ సౌర్యం ,చెక్ బౌన్స్ , రోడ్డు ప్రమాదాల కేసులు, ఇతర రాజీ పడదగిన కేసులను గుర్తించి ఇరువర్గల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేట్లుగా అవగాహన కల్పించాలని పోలీసులకు సూచించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# డంపూయార్డు పంచాయితీపై మాటల యుద్ధం

### బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో గుమ్మడిదలలో బిఆర్ఎస్ నేతల మీడియా సమావేశం



వాయిస్ టుడే (గుమ్మడిదల మండల్ ప్రతినిధి సంగారెడ్డి జిల్లా): గుమ్మడిదల మండలంలో ప్యారానగర్ నిర్మించదల పెట్టిన డంపింగ్ యార్డ్ విషయంపై అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్ నాయకుల మధ్య మాటల యుద్ధం ప్యారనగర్ ఎర్పాటుచేస్తున్న డంపూయార్డు వివాదం

డంపింగ్ యార్డ్ విషయంలో ఏం మాత్రం నిర్లక్ష్యం చేసిన గుమ్మడిదల మండలం లోని అన్ని గ్రామాలు అభివృద్ధికి కష్టంగా మారుతుంది కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు చిల్లర రాజకీయాలు మానుకొని ఇప్పటికైనా అందరం కలిసికట్టుగా డంపు యార్డ్ విషయంలో ఏకతాటిపై నిలబడి సహకరించవలసిందిగా డంపుయార్డు వద్దంటూ అన్ని గ్రామాల్లో తీర్మానాలు చేసి,అప్పట్లోనే అధికారులకు,ఎమ్మెల్యేకి,జిల్లామంత్రికి వినతి పత్రాలు ఇచ్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీది కాబట్ట అధికారంలో ఉన్నలేకున్నా డంపుయార్డు వద్దంటూ యుద్ధం చేస్తుంది బీఆర్ఎస్ పార్టీ 2013లొనే డంపూయార్డుకు భూమి అలర్ట్ చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం కాబట్టి పది సంవత్సరాలు డంపుయార్డుని ఆపింది బిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డంపుయార్డు నిర్మాణం మానుకొని ,అఖిల పక్షంగా పోరాటానికి ముందుకు రండి,అందరం కలిసికట్టుగా డంపుయార్డుని నిలిపివేద్దాం. మంత్రి దామోదర్ పిలిస్తేనే మేము వెళ్లినం,డంపుయార్డుపై జరిగే నష్టంమైనా మంత్రికి పూర్తిగా వివరించాం, ఆయన సానుకుంలంగా స్పదించారు, అదనంగా గుమ్మడిదలకు 100 పడకల దావకన హామీ ఇచ్చాడు. ఇపుడు ప్రభుత్వం మీదేకదా డంపుయార్డుని ఆపండి,అందరం సంతోషిస్తాం,మీకు సహరించడానికి మేము సిద్ధంగా ఉన్నాం. కాంగ్రెస్ నాయకులు ఇప్పటివరకు ఒకమంత్రికి, ఎమ్మెల్యేని,అధికారులను కలిసి వినతిపత్రం ఇచ్చిన పాపాన పోలేదు,ప్రజలు అంతా చూస్తున్నారు. డంపూయార్డు నిలిపివేసే వరకు బిఆర్ఎస్ పార్టీ ఆ పోరాటం ఆపేది లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గుమ్మడిదల మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి బొంతపల్లి బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి బొంతపల్లి మాజీ వార్డ్ మెంబర్ సురభి వినోద్ గౌడ్ దోమడుగు మాజీ సర్పంచ్ రాజశేఖర్ దోమడుగు విలేజ్ ప్రెసిడెంట్ మురళి తెలంగాణ ఉద్యమకారుడు మంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన కుడా

### 1కోటి 53లక్షల నిధుల మంజూరు పత్రాన్ని మంత్రి పొన్నం కు అందజేత



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: వరంగల్ - సిద్దిపేట రహదారి లో ఉన్న ఎల్కతుర్తి జంక్షన్ కరీంనగర్ ని అనుసంధానం చేయడంలో ప్రధానమైనదని, ఈ జంక్షన్ అభివృద్ధికి కుడా తరుపున నిధులు కేటాయించాలని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామిరెడ్డి దృష్టికి రాష్ట్ర రోడ్డు రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీసుకురావడంతో కుడా చైర్మన్ 1కోటి 53లక్షల రూపాయల నిధుల మంజూరు పత్రాన్ని చైర్మన్ బుధవారం హైదరాబాద్ లో మంత్రికి అందజేశారు. అదే విధంగా నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా వారు ఎల్కతుర్తి జంక్షన్ ని నాలుగులైన్ రహదారిగా మార్చడంకోసం పనులు ప్రారంభించారు. మంత్రి పేర్కొన్న ఎల్కతుర్తి జంక్షన్ డెవలప్మెంట్ మరియు బ్యూటిఫికేషన్ కోసం హన్మకొండ జిల్లా కలెక్టర్ మరియు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ సదరు రహదారిని సెప్టెంబర్ 12 నాడు సందర్శించి ఎగ్జిక్యూటివ్స్ ఇంజనీర్ కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ని పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. సదరు ప్రాథమిక అంచనాల ఆధారంగా కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారు సమర్పించిన రూ 1.53 కోట్లు "ఎల్కతుర్తి ట్రాఫిక్ జంక్షన్ అభివృద్ధి" కోసం బుధవారం విడుదల చేశారు.



## మున్సిపాలిటీ ట్రాన్స్ఫర్ షెడ్‌లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

వాయిస్ టుడే, హనుమకొండ: హనుమకొండ బాలసముద్రంలోని ఉన్న మున్సిపాలిటీ వాహన మరమత్తుల (వెహికిల్ షెడ్), ట్రాన్స్ఫర్ షెడ్ లను పరిశీలించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మేయర్ గుండు సుధారాణి తో కలిసి బుధవారం పరిశీలించారు. మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధానకార్యాలయం లో జరిగిన సర్వసభ్య సమావేశంలోని అంశాల క్షేత్ర స్థాయి పరిశీలనలో భాగంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరమ్మత్తుల కోసం ఆగి ఉన్న వాహనాలను పరిశీలించారు. చిన్న చిన్న వాహనాల ద్వారా సేకరించిన చెత్తను షెడ్ నుంచి భారీ వాహనాలకు తరలించే క్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలకి ఇబ్బంది కలుగుతున్న తరుణంలో ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. మరమ్మత్తుల కోసం ఉండే వాహనాలకు వీలైనంత త్వరగా మరమ్మతులు జరిపి విధులకు పంపించాలని కార్మికులకు తెలిపారు. సరైన రోడ్డు లేకపోవడంతో భారీ వాహనాలు ఆలస్యంగా వెళ్లడం పట్ల ట్రాన్సఫర్ స్టేషన్ లో సీసీ రోడ్డు నిర్మాణం ప్రది పాదనలో ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డంపు యార్డ్ వెళ్లే మార్గంలో బాలసముద్రం పరిసర ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు కలుగుతుందని.. ప్రత్యామ్నాయ మార్గం కూడా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. గత కొద్దీ రోజులుగా మరమ్మత్తుల్లో ఉన్న పోతననగర్ ట్రాన్సఫర్ స్టేషన్ ప్రారంభానికి సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. విధులకు హాజరుకాని డ్రైవర్, కార్మికుల పట్ల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆదేశించారు.

## ఇండియన్ ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో ప్రతిభ చాటిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు



వాయిస్ టుడే సెప్టెంబర్ 25 ( సిద్దిపేట జిల్లా ప్రతినిధి ) సిద్దిపేట జిల్లా ఎస్టి పీటర్స్ హైహ్ స్కూల్ జగదేవపూర్ ఇండియన్ ఒలింపియాడ్ టాలెంట్ ఒలింపియాడ్ ఎగ్జామినేషన్ ( బి2023-24 ) సైన్స్ విభాగంలో స్టేట్ టాపర్ అవార్డు పొందిన టీ . శరణ్య మరియు గణిత విభాగంలో S. అక్షిత లు మరియు జి . కే విభాగంలలో క్లాస్ టాపర్ గా నిలిచిన విద్యార్థులను స్థానిక ( ఎం ఈ ఓ )ఉదయ్ భాస్కర్ రెడ్డిఅభినందించరు. అనంతరం విద్యార్థులు పొందిన మోడల్స్ అవార్డు లను అందజేయడం జరిగింది. ఇలాగే రాబోయే రోజులలో కూడా మంచి ఫలితాలను సాధిస్తూ మరెన్నో అవార్డులు పొందాలని అలాగే ప్రతి సంవత్సరం లాగే ఈ విద్యా సంవత్సరం కూడా పదవ తరగతిలో 10/10( జి ఏ పి ) లు సాధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ విజయానికి కృషిచేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. (ఎంఈఓ) ఉదయ్ భాస్కర్ రెడ్డికి గ వీడ్కోలు జగ దేవపూర్ మండల(ఎంఈఓ) గా బాధ్యతలు నిర్వర్తించి ఈరోజు బదిలీపై ములుగు ( ఎంఈఓ)గా వెళుతున్నందున ఉదయ్ భాస్కర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి వీడ్కోలు పలకడం జరిగింది.

## మాల కళ్యాణ వేదిక భవన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### మాల జాతి ఐక్యతకు జాతి ముద్దుబిడ్డలలందరూ కృషి చేయాలి
### నా సొంత నిధులతో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తా
### వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు




వాయిస్ టుడే, హనుమకొండ: హనుమకొండ న్యూశాయంపేట లోని నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన అభివృద్ధి పనులకు స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మరియు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు లు హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం తొలుత ఈ భవన స్థలానికి మరియు నిర్మాణానికి కృషి చేసి మరణించిన అంకేశ్వరపు వెంకటమల్లు కు నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ మాల మహానాడు జాతి ఐక్యతకు జాతి ముద్దుబిడ్డలలందరూ కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో మాలసమాజం అన్ని కులాలతో పోటీపడే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందు వెళ్తుందని, నా ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుంచి 20 లక్షల రూపాయలు మరియు భవన అభివృద్ధి పనులకు నా సొంత నిధులతో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్యే నాగరాజు హామీ నిచ్చారు. ఈ భవనాన్ని సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మాల జాతి బిడ్డలకు వసతి మరియు వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చాలా దోహదపడుతుందన్నారు. గత కొద్ది ఏళ్లుగా ఈ భవన నిర్మాణానికి మరియు తదితర అంశాలకు కృషిచేసిన ప్రతి ఒక్క మాల జాతి బిడ్డకు నా యొక్క కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే తెలియజేశారు. ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహాక కమిటీ సభ్యులు ఎమ్మెల్యేలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాల కులస్తుల పెద్దలు ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ ఆచార్య బన్న ఐలయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామెర నర్సయ్య, మాలమహనాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, నరసయ్య తో పాటు మాల కులస్తుల సంఘ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల వలన ఇల్లు కూలిపోయింది ప్రభుత్వమే ఆదుకోవాలి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా సెప్టెంబర్ 25: జడ్చర్ల లో బకర రాఘవుల కాంపౌండ్ కాలనీకి చెందిన ఆకుల శారదా అని ఓ మహిళ ప్రవేట్ పాఠశాల బోధిస్తూ జీవనం కొనసాగిస్తున్న ఆకుల శారద ఒక ప్రవేట్ టీచర్ పనిచేస్తూ జీవనం కొనసాగించేది గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షా ఇల్లు కోలుపోవడం జరిగింది. కావున జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, మాపై దయవుంచి మమ్మల్ని ఆదుకోవాలని ఆకుల శారద మరియు ఆమె తల్లి ఇద్దరు వేడుకుంటున్నారు . ఒక ప్రైవేటు పాఠశాలలో టీచరుగా బోధిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు తరుణంలో 2018 లో ఆకుల శారద భర్త చనిపోవడం జరిగింది. కుటుంబంలో బరువు బాధ్యతలు ఆమెపై పడడంతో 25 సంవత్సరాలుగా ప్రవేటు పాఠశాలలో బోధిస్తూ జీవనం ఉపాధి కొనసాగించింది గత కరోనా టైం నుండి స్కూలు మూసివేయడంతో జీవనోపాధి లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆమె ఉన్నారు. సెప్టెంబర్ 12 తేదీన అకాల వర్షానికి ఇల్లు కూలిపోవడం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , ఆదుకోవాలని బాధితురాలు ఆకుల శారద ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రేక్కాడితే డొక్కాడని పరిస్థితిలో ఉన్న ప్రభుత్వం ద్వారా సాయసాకారాలు అందించాలని ఆకుల శారద ఆమె తల్లి కోరుతున్నారు, మాపై దయవుంచి, జడ్చర్ల లో ప్రభుత్వం ద్వారా కేటాయించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని మాకు ఎటు దారి లేదు మమ్మలని ప్రభుత్వమే ఆదుకోవాలని ఆ తల్లి కూతుర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీవితం స్ఫూర్తిదాయకం: రావు పద్మ



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా బీజేపీ కార్యాలయంలో హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రావు పద్మ మాట్లాడుతు పండిత్ దీన్ దయాళ్ జీవితం మనకు స్ఫూర్తి అని, వారి యొక్క నిస్వార్థ సేవాగుణం ఎంతో ఆదర్శనీయం అని మరియు దేశానికి, పేదలకు సేవ చేయడానికి దీన్ దయాళ్ ఉపాధ్యాయ వారి జీవితాన్ని అంకితం చేశారు అని, సమాజంలోని ఆఖరి వ్యక్తికి సైతం సేవ చేయాలన్న పండిత్ దీన్ దయాళ్ 'అంత్యోదయ' భావనకు బిజెపి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా నాయకులు కొలను సంతోష్ రెడ్డి, నర్మెట్ట శ్రీనివాస్ రావు, కందగట్ల సత్యనారయణ, సంద్ర మధు, చల్లా జైపాల్ రెడ్డి, సాగర్, అరణ్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.